పెన్ పవర్
బాపట్ల | ప్రకాశం | నెల్లూరు



## ఉద్రిక్తత వాతావరణం మధ్య

# చెత్త దిబ్బలు తొలగింపు

జెసిబి తో చెత్త దిబ్బల తొలగింపుకు చర్యలు తీసుకున్న అధికారులు.
చెప్పుకుప్పల తొలగింపును అడ్డుకున్న పారిశుధ్య కార్మికులు.
అధికారులు- పారిశుధ్య కార్మికుల మధ్య జరిగిన వాగ్వాదం.
పారిశుధ్య కార్మికులకు మద్దతుగా నిలబడిన సిపిఎం నేతలు.
పారిశుధ్య కార్మికుల నిరసనను అడ్డుకున్న పోలీసులు.
పోలీసుల హెచ్చరికలతో వెనక్కి తగ్గిన పారిశుధ్య కార్మికులు.
శనివారం ఉదయం కొద్దిసేపు కొమరోలు లోని నాలుగు రోడ్ల కూడలిలో నెలకొన్న ఉద్రిక్తత వాతావరణం.
పంతం నెగ్గించుకున్న అధికారులు.
ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని తప్పనిసరి పరిస్థితులలో చెత్త దిబ్బలను తొలగింపజేశాం
- అధికారుల వివరణ.



**కొమరోలు పెన్ పవర్ జూలై 27**
కొమరోలు పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ సమీపంలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద శనివారం ఉదయం 6 గంటల సమయంలో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. కొమరోలు తరువాయి 4లో..

## క్షుద్ర పూజాలు ఆందోళనలో ప్రజలు

# ఆధునిక కాలంలో కూడా మూఢనమ్మకాలు



**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**
ఆధునిక యుగం లో నివాసిస్తున్నాము ఎంతో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచుకుంటున్నాం అయిన ఇంకా కొంతమంది మూఢనమ్మకాల ముసుగులో నలిగిపోతున్నారు ఇందుకు కారణాలు అనేకం విషయానికొస్తే రాచర్ల గ్రామం సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలీని వ్యక్తులు నిమ్మకాయలు ముగ్గులు వేసి పసుపు కుంకుమ లతో క్షుద్ర పూజలు చేసినట్లు శనివారం ఉదయం అమార్గం లో తిరుగుతున్న ప్రజలు కనుగొన్నారు గ్రామసమీపంలో క్షద్రపూజలు చేయటం పట్ల విస్మయం. వ్యక్తం చేస్తున్నారు అయితే తరువాయి 4లో..

## "అసెంబ్లీ లో శ్వేతపత్రం చర్చల్లో

# ఎందుకు పాల్గొన లేదు జగన్ రెడ్డి"

### ప్రతిపక్ష హోదా ఉంటేనే వస్తావా!

### -తూనుగుంట్ల సాయిబాబా.

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై 27**
శ్వేత పత్రాలను అబద్దపు పత్రాలుగా పోలుస్తూ,హామీల అమలుపై ప్రజల దృష్టిని మళ్లించేందుకు శ్వేత పత్రాల పేరుతో డ్రామా అంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొనటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఖండించారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాయిబాబా విలేకరులతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి అరాచక పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుదేలైందని,రూ 13 వేల కోట్ల అప్పులతో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించిన జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చంద్రబాబు ప్రకటించిన శ్వేత పత్రాలను డ్రామాగా అభివర్ణించటం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. ఐదు రోజులు పాటు జరిగిన అసెంబ్లీ చర్చల్లో,శ్వేత పత్రాల ప్రకటనపై చర్చించేందుకు అసెంబ్లీకి రాకపోవడానికి తరువాయి 4లో..





# అంగన్వాడిల తీరు మారేదెప్పుడు

## చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు కారణమా...?

## ఉన్నతాధికారుల పర్యవేక్షణ శూన్యం




**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 27**
మండలంలో ఎక్కడ చూసినా పలు అంగన్వాడి కేంద్రాలు పదే పదే మూసివేసి కనపడుతున్నాయి.ఇదే తంతు మండలంలోని గుర్రాలమడుగు,గార్లదిన్నే గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలు శనివారం మూసివేసి కనపడిన సంఘటన చోటుచేసుకుంది. అంగన్వాడీ కేంద్రాలు సక్రమంగా తియ్యట్లెదని, కేంద్రంలో ఉండాల్సిన కార్యకర్త, ఆయా ఒక్కరూ కూడా సమయపాలన పాటించడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పిల్లలకు, గర్భిణీలకు ఇవ్వాల్సిన పోషకాహారం సక్రమంగా ఇవ్వట్లేదని గ్రామస్థులు తెలియచేసారు. అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చెయ్యాల్సిన సూపర్వైజర్ లు పట్టించుకోకపోవడం, ఇదంతా తెలిసిన ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్లే కార్యకర్తలు కేంద్రాలను మూసివేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.పలు మార్లు ఉన్నతాధికారులకు తెలియచేసిన ఎలాంటి తరువాయి 4లో..

## మళ్లీ నిరసన దీక్షలో పాల్గొన్న

# కొమరోలు పారిశుద్ధ్య కార్మికులు

చెల్లింపులకు నోచుకోని వేతన బకాయిలు.
డిపిఓ స్వయంగా వచ్చి చర్చలు జరిపినప్పటికీ కొలిక్కి రాని సమస్యలు.
పంచాయతీలో సాధారణ నిధుల కొరత ఉన్నదని చెబుతున్న సర్పంచి
ఇంటి నీటి పన్ను వసూలు చేసి జీతాలు చెల్లిస్తామంటూ వివరణ.
వేతన బకాయిలు మంజూరు చేస్తేనే విధులకు హాజరవుతామని స్పష్టం చేస్తున్న పారిశుధ్య కార్మికులు.
వీధులలో పేరుకుపోతున్న చెత్తాచెదారం నిల్వలు.



**కొమరోలు పెన్ పవర్ జూలై 27**
కొమరోలు పంచాయతీలోని పారిశుధ్య కార్మికులు శనివారం నుంచి మళ్లీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కొమరోలు గ్రామపంచాయతీలో 5 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, ఇద్దరూ టర్న్ కాక్ లు ,ఒకరు ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తుండగా మరో తొమ్మిది మంది స్వచ్ఛభారత్ కార్మికులు పనిచేస్తున్నారు. వారిలో కొందరికి గత 30 నెలల పాటు మరికొందరికి 20 నెలలపాటు తరువాయి 4లో..

## ప్రశ్నల వర్షంతో

# సర్వసభ్య సమావేశం



**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 27**
మండల సర్వసభ్య సమావేశం ప్రశ్నల వర్షంతో జరిగింది.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మురళీ కృష్ణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గొట్లగట్టు ఎంపీటీసీ సభ్యులు ఉడుముల రామనారాయణరెడ్డి అధికారులకు ప్రశ్నల వర్షం కురిపించారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాలు ప్రారంభించినటువంటి శిలాఫలకాలను పగులగొట్టి సంబరాలు జరుపుకున్నారు.ఇలాంటి చర్యలకు పాల్పడినా తరువాయి 4లో..

# పనుల్లో నాణ్యత పాటించి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

## ఎంఈఓ-2 ఎం.గోవర్ధన్.

## తెట్టు, రావూరు పాఠశాలల్లో అభివృద్ధి పనుల తనిఖీ.

**గుడ్లూరు, పెన్ పవర్, జులై 27:**
పాఠశాలల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎంఈఓ-2 ఎం. గోవర్ధన్ తెలిపారు. మండలం పరిధిలో ఉన్న తెట్టు యూ.పీ స్కూల్స్ మరియు ఎం.పీ.పీ.ఎస్ రావూరు లలో జరుగుతున్న పాటశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను శనివారం ఎంఈఓ-2 పరిశీలించారు. అక్కడ తరువాయి 4లో..



మూడవ పేజీ తరువాయి

## ఉద్రిక్తత వాతావరణం మధ్య

# చెత్త దిబ్బలు తొలగింపు







గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు తమకు అందవలసిన వేతన బకాయిలు చెల్లించకపోవడంతో ఈనెల రెండవ తేదీ నుంచి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. దీనితో పట్టణంలో పారిశుద్ధ్య పనులు నిలిచిపోయాయి .వీధులలో చెత్తాచెదారం పేరుకుపోతున్నది. ఇక పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో గల నాలుగు రోడ్ల కూడలి వద్ద ఆ చుట్టుపక్కల నివాస గృహాల వారు ,వ్యాపారస్తులు బార్బర్ షాప్ ల వారు వేస్తున్న చెత్తాచెదారంతో ఇస్లాం పేటకు వెళ్లే రోడ్డుపై నిర్మించిన ఆర్చి వద్ద చెత్తాచెదారం తో పెద్ద దిబ్బ ఏర్పడింది . రోజురోజుకు ఆ దిబ్బ మరింత ఎత్తుగా ,విశాలంగా మారుతూ ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డు పైకి వ్యాపించింది. దీనితో ఆ చుట్టుపక్కల వారు తీవ్ర ఇబ్బందులకు ఆందోళనకు గురవుతున్నారు .ప్రధాన రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు, వాహదారులు కూడా దుర్వాసన భరించలేక ఇబ్బందులు పడుతున్నారు. దీనితో శుక్రవారం ఎంపీడీవో, ఈఓఆర్డి ,పంచాయతీ కార్యదర్శి తదితరులు పారిశుద్ధ్య కార్మికులతో సిపిఎం నేతలతో చర్చలు జరిపారు .తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు పూర్తిస్థాయిలో చెల్లిస్తేనే తాము విధులలో చేరుతామని ,పరిశుద్ధ్య కార్మికులు తేల్చి చెప్పారు. నిలిచిపోయిన పనులు ప్రారంభించండి త్వరలో వేతన బకాయిలు చెల్లిస్తామని అధికారులు చెప్పినప్పటికీ వారి మాటలను పారిశుద్ధ కార్మికులు విశ్వసించలేదు. గతంలో కూడా ఇలాగే చెప్పి కాలయాపన చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే శనివారం ఉదయం 6 గంటల సమయంలో స్థానిక ఎంపీడీవో ఈవో ఆర్ డి తదితరులు ఆంజనేయ స్వామి ఆలయం కూడలి వద్దకు చేరి జెసిబి తో చెత్త దిబ్బను తొలగించే ప్రయత్నం చేశారు. దీనితో పారిశుద్ధ్య కార్మికులు ఆ కార్యక్రమాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. తమకు చెల్లించవలసిన వేతనాలు చెల్లించి ఆ తర్వాతనే చెత్త దిబ్బను తొలగించాలని పట్టుపట్టారు. వారికి సిపిఎం నేతలు మద్దతుగా నిలిచారు .ఆ సందర్భంగా అధికారులకు పారిశుద్ధ కార్మికులకు మధ్య కొద్దిసేపు వాగివాదం జరిగింది. దీనితో అధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వచ్చి పారిశుద్ధ కార్మికులకు నచ్చజెప్పి కార్యక్రమాన్ని అడ్డుకోవడం సమంజసం కాదని అందుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు దీనితో కార్మికులు వెనక్కి తగ్గవలసి వచ్చింది. తమ న్యాయమైన సమస్యను అర్థం చేసుకోకుండా అధికారులకు అండగా నిలవడం ఏమిటని పారిశుద్ధ్య కార్మికులు పోలీసులను నిలదీశారు .దీనితో మీ సమస్యలు ఏవైనా ఉంటే జిల్లా కేంద్రానికి వెళ్లి మీకోసం కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై వారికి ఉచిత సలహా ఇచ్చారు. ఒకవైపు జెసిబి చెత్త దిబ్బను తొలగిస్తుండగా మరోవైపు పారిశుద్ధ కార్మికులు అడ్డు తగిలి నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు ఇవ్వడంతో ఆ ప్రాంతం కొద్దిసేపు ఉద్రిక్తత మారింది. ఎట్టకేలకు జెసిబి ట్రాక్టర్ సహాయంతో చెత్త దిబ్బను తొలగించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తప్పనిసరి పరిస్థితులలో చెత్త దిబ్బను తొలగించవలసి వచ్చిందని అధికారులు వివరణ ఇచ్చారు. అనంతరం పారిశుద్ధ కార్మికులు గ్రామ సచివాలయ ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

### క్షుద్ర పూజాలు ఆందోళనలో ప్రజలు

## ఆధునిక కాలంలో కూడా మూఢనమ్మకాలు

ఈ పూజలు ఎవరు ఎందుకు ఏమి ఆశించి చేశారో అంతుచిక్కని ప్రశ్నగా ఉంది ప్రస్తుతం మనం నాగరిక యుగంలో జీవిస్తూ టెక్నాలజీని అంది పుచ్చుకుని అంతరిక్ష యాత్రల కు వెళుతున్న వేళా ఈక్షుద్రపూజాలే టని ప్రజలు ముక్కున వ్రేలు వేసుకుంటున్నారు అయిన మన మూఢనమ్మకాలు మనల్ని ఒక్కింత కలవర పెట్టక మానవు దాంతో ప్రజలు భయ కంపితులౌతున్నారు. పోలీస్ శాఖ కలుగజేసుకొని క్షుద్రపూజలు చేసిన వారిని కనుగొని విచారించి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అంగన్వాడిల తీరు మారేదెప్పుడు

చర్యలు తీసుకోకపొగా ముడుపులు తీసుకొని మమ అనిపిస్తున్నారేమో..? అందువల్లె అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు బాగా వినిపిస్తున్నాయి. ఈ విషయం పై సీడీపీఓ సుధామరుతి వివరణ కోరగా తనిఖీ చేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### "అసెంబ్లీ లో శ్వేతపత్రం చర్చల్లో

## ఎందుకు పాల్గొన లేదు జగన్ రెడ్డి"



కారణమేంటి జగన్ రెడ్డి అంటూ ప్రశ్నించారు? అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లేదని అలిగావా! 45 రోజుల పరిపాలనలో చంద్రబాబు ప్రకటించిన హామీలలో చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థలో మాటకు కట్టుబడి అవ్వ-తాతల పెన్షన్ రూ 3వేల నుండి రూ 4 వేలకు ప్రకటించి అమలు చేయడం,16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించటం,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయడం,ఉచిత ఇసుక అమలు చేయడం,హామీలు నెరవేర్చడం కాదా అంటూ సాయిబాబా ప్రశ్నించారు. వైయస్సార్ పార్టీకి చెందిన 36 మంది కార్యకర్తలను, నాయకులను తెలుగుదేశం వారు హత్య చేశారంటూ చెప్పే జగన్మోహన్ రెడ్డి, వినుకొండలో ఒక్క రషీదు కుటుంబాన్ని మాత్రమే పరామర్శించి మిగిలిన 35 కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదంటూ సాయిబాబా ప్రశ్నిస్తూ, హత్యకు గురికాబడిన వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తల పేర్లు, అడ్రస్సులు ప్రభుత్వానికి తెలియజేస్తే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటిస్తే,ఆయా పేర్లు చెప్పలేక పోవటానికి కారణమేంటి అంటూ నిలదీశారు.మీ పార్టీలో రషీదుకు ఒక న్యాయం మిగిలిన కార్యకర్తలకు మరొక న్యాయమా? అంటూ ఆయన నిలదీశారు. సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, మండ్రు శ్రీనివాసరావు, గుర్రం బాబు, మహమ్మద్ సోహెల్, కొన్నిపాటి లోకానంద్, వేల్పూరి సీతయ్య, లంకా మురళి,డొక్కు శ్రీనివాసరావులు,కట్టా శరత్,పెదలంక సుబ్బారావు,బట్టు మోహన్,కొలుసు పోతురాజు,కౌసర్ ఆలీ,ఇంతియాజ్, వడ్లమూడి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### మళ్లీ నిరసన దీక్షలో పాల్గొన్న

## కొమరోలు పారిశుద్ధ్య కార్మికులు

వేతన బకాయిలు నిలిచిపోయాయి .దీనితో తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు చెల్లించాలంటూ పారిశుద్ధ కార్మికులు ఈ నెల రెండవ తేదీ నుంచి 5వ తేదీ వరకు నిరాహార దీక్షలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఆ మేరకు గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకొని పారిశుద్ధ కార్మికులకు కొందరికి 10 నెలల పాటు, మరికొందరికి ఐదు నెలల పాటు తొలి విడతగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు మంజూరు చేశారు. అయితే టెండర్లపై పనిచేస్తున్న కార్మికులకు గ్రామపంచాయతీ జనరల్ ఫండ్ నుంచి వేతనాలు చెల్లించవలసి ఉన్నదని, జనరల్ ఫండ్ తక్కువగా ఉన్నందువల్ల వేతనాలు చెల్లింపులు జాప్యం జరుగుతున్నదని ,వారికి కూడా త్వరలో వేతనాలు మంజూరు చేస్తామని అప్పట్లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తెలిపారు. దీనితో పారిశుద్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమాలను విరమించి విధులలో చేరారు. అయితే రోజులు గడుస్తున్నప్పటికీ టెండర్ల పై పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు, టర్న్ కాక్ లకు ,ఎలక్ట్రీషన్కు వేతనాలు మంజూరు కాలేదు. అంతేగాక టెండర్లపై పనిచేస్తున్న చిరు ఉద్యోగుల కాలపరిమితి ఈ ఏడాది జూన్ 30 నాటికి మునిసిపోయింది. అయినప్పటికీ ఈ నెల 18 తేదీ వరకు వారు విధులు నిర్వహించారు .దీనితో పాత వారిని కొనసాగిస్తారా లేక కొత్త టెండర్లు వేస్తారా అని విషయం తేటతెల్లం కాలేదు . టెండర్లు పిలవడంలో చాలా జాప్యం కూడా జరుగుతున్నది .అందువల్ల తమ సమస్యను పరిష్కరించాలని తమకు అందవలసిన వేతన బకాయిలు వెంటనే అందించాలని కోరుతూ పారిశుద్ధ్య కార్మికులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. సమాచారం అందుకున్న జిల్లా పంచాయతీ అధికారి ఉషారాణి ఇటీవల కొమరోలు వచ్చి సమస్యలపై చర్చించి త్వరలో పారిశుద్ధ కార్మికులకు వేతనాలు చెల్లించాలని ఆదేశించి వెళ్లారు. అయితే వేతన బకాయిల చెల్లింపులు తీవ్ర జాప్యం జరుగుతున్నందువల్ల పారిశుధ్య కార్మికులు సహాయ నిరాకరణ కార్యక్రమాలను చేపట్టారు .దీనితో పట్టణంలో చెత్తాచెదారం ఎక్కడికక్కడ నిలిచిపోయి చెత్తదిబ్బలుగా మారాయి. కొమరోలు లోని ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పెద్ద ఎత్తున చెత్త దిబ్బ ఏర్పడింది .దీనితో ప్రధాన ఆర్ అండ్ బి రోడ్డుపై రాకపోకలు సాగించే ప్రజలు, చుట్టుపక్కల నివాసం ఉంటున్న ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర దుర్వాసనను భరిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల నుంచి నిరసన రావడంతో స్థానిక ఎంపీడీవో ఈఓఆర్డి పంచాయతీ కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికులతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీనితో శనివారం నుంచి పారిశుద్ధ్య కార్మికులు టెండర్లపై పనిచేస్తున్న చిరు ఉద్యోగులు గ్రామ సచివాలయం ప్రధాన గేటు వద్ద బైఠాయించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమకు చెల్లించవలసిన వేతన బకాయిలు పూర్తిగా మంజూరు చేస్తేనే తాము నిరసన కార్యక్రమాలు విరమించి విధులలో చేరుతామని వారు ప్రకటించారు. వారికి సిపిఎం నాయకులు ఆవులయ్య ,అంజమ్మ ,రామయ్య తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## పనుల్లో నాణ్యత పాటించి, నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలి

జరుగుతున్న పనుల నాణ్యతను తనిఖీ చేసి, పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పనులలో నాణ్యత ప్రమాణాలను విస్మరించవద్దని, నిర్ణీత సమయంలో వాటిని పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ఆయా పాఠశాలలలో గల రికార్డులను, రిజిష్టర్ లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 ఎం.గోవర్ధన్ మాట్లాడుతూ తెట్టు యూపీ స్కూల్స్ నందు 4 అదనపు గదుల నిర్మానాలు చేపట్టగా, అందులో ఒకటి పూర్తి అయినదని, మిగిలిన మూడు స్లాబ్ లెవల్ కి వచ్చి ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు నిర్మాణంలో ఉన్న టాయిలెట్, వంటగది దాదాపు పూర్తి అవ్వగా, వాటికి సంబంధించి పెండింగ్ లో ఉన్న టైల్స్ కూడా రెండు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వాటర్ వర్క్ పనులు కూడా దాదాపు చివరి దశకు చేరుకున్నాయని, వీటిని త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టి ఉన్నాయని, త్వరలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని ఎంఈఓ-2 గోవర్ధన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రశ్నల వర్షంతో

# సర్వసభ్య సమావేశం



అధికారులు ఎవ్వరూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశించి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాట్రగుంట పంచాయతీలో సచివాలయం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించిన శిలాఫలకాన్ని అధికారులు తొలగించారని అధికారాలను ప్రశ్నించారు. ఈ సందర్భంగా కాట్రగుంట పంచాయితీ కార్యదర్శి మాట్లాడుతూ...శిలాఫలకం పైన స్థానిక సర్పంచ్ పేరు లేకపోవడంతో శిలాఫలకాన్ని తొలగించి వెంటనే సర్పంచ్ పేరుతో నూతన శిలాఫలకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలియచేశారు.అనంతరం ఎంపీటీసీ సభ్యులు రామనారాయణరెడ్డి మాట్లాడుతూ..చినమనగుండం సచివాలయం శిలాఫలకం పగులగొట్టి,సచివాలయం మీద తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నా అధికారులు చూస్తున్నారని ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలు చెప్పాలని ప్రశ్నించారు.అనంతరం జెడ్పీటీసీ సభ్యులు అక్కిదాసరి ఏడుకొండలు మాట్లాడుతూ...గత నెలలో ఫించన్లు పంపిణీ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులకు ఎవ్వరికీ సమాచారం ఇవ్వలేదని ప్రోటో కాల్ పాటించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు.గ్రామాల్లో పించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎలాంటి సంబంధం లేని వారు చేతుల మీదుగా ఫించన్లు పంపిణీ ఎలా చేస్తారని అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం సర్వసభ్య సమావేశం నుండీ ఎంపీటీసీలు,సర్పంచ్లు వాకౌట్ చేసి సమావేశం హాలు నుండి బయటికి వెళ్ళిపోయారు. ప్రజా ప్రతినిధులు సమావేశం నుండి బయిటికి వెళ్లిపోవడంతో సమావేశాన్ని ఎంపీపీ మురళీ కృష్ణ వాయిదా వేశారు.

## అబ్దుల్ కలాం 9వ వర్థంతి సందర్భంగా నివాళులు అర్పించిన టిడిపి మండల నాయకులు







**పెన్ పవర్ పామూరు జూలై 27**

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద శనివారం ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు , బొల్లా నరసింహ రావు మాట్లాడుతూ భారతదేశ రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలామ్ 2015 జూలై 27 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యాడు. షిల్లాంగ్ లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలామ్ హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయాడు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలామ్ను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. అతను గుండెపోటుతో చేరినట్లు, పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలామ్ కన్నుమూశాడు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు, మోరపోయిన హుస్సేన్ రావు , శంషుర్, ఇర్రి కోటిరెడ్డి, అమీర్జాన్, పిడుగు శీను, బండ్ల నారాయణ, పోక వినోద్, ఖాదర్ భాషా, ఖాజా రహమతుల్లా, మాచర్ల రహిమాన్ , చిన్న హజరత్ , ఎమ్మార్పీఎస్ మోసే , టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅంకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఇంటూరి



**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

మండలంలోని మహాదేవపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి తిరుణాళ్ళ సందర్భంగా శనివారం అమ్మవారిని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు వారి సతీమణి సౌజన్య , కుమారులు అవినాష్, సందీప్ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ శ్రీ అంకమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు గుళ్ళ సుధాకర్, నర్రా వెంకటేశ్వర్లు, గుళ్లా శ్రీనివాసులు, గుళ్ళ నర్సింగరావు, లాల్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ముప్పా కొండయ్యను పరామర్శించిన రావుల



**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

కందుకూరు పట్టణంలో ప్రముఖ హోమియోపతి డాక్టర్, సిపిఎం నాయకులు ముప్పా కొండయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీనితో డాక్టర్ ముప్పా కొండయ్య ఇంటికి వెళ్లి శనివారం ఆయన్ని ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి రావుల వెంకయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కోపూరు మాలకొండయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు కే హరిబాబు ఉన్నారు.

## మితిమీరిన ఉచితాల వల్ల భావితరాల భవిష్యత్తు నాశనం -పొడపాటి చక్రి




**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

కేంద్రం ఈ ఏడాది ప్రవేశపెట్టిన బడ్జెట్లో 72,000 కోట్ల రూపాయల ద్రవ్య లోటు అంటే దేశం మీద ఉన్న అప్పుల కోసం కేటాయించడం, కానీ రాష్ట్రాలు వారికి నచ్చినట్టు ఉచితాలు ఇస్తూ దేశాన్ని మరింత అప్పుల బారిన పడేస్తున్నట్టు కందుకూరు నియోజకవర్గ జై భారత్ నేషనల్ పార్టీ ఇంచార్జి పొడపాటి చక్రి పేర్కొన్నారు. రాష్ట్రాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే దేశం అభివృద్ధి చెందడం కష్టం, పథకాల కోసం ప్రభుత్వాలు ప్రజా ధనాన్ని లేదా దేశ ఆర్థిక వనరులను వాడుతారు తప్ప తమ సొంత డబ్బు కాదని గుర్తుచేసుకోవాలి అని చక్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, సుప్రీమ్ కోర్టు ఈ విషయంపై సమీక్షించి ఎన్నికల సమయంలో పార్టీలు తయారుచేసే మేనిఫెస్టోల పై ఆర్థిక క్రమశిక్షణతో కూడిన హామీలు పొందుపరిచేలా చట్టాలు తీసుకురావాలని చక్రి కోరారు.

## అన్న క్యాంటీన్‌కు 25వేల రూపాయలు విరాళం

**పెన్ పవర్ పామూరు జూలై 27**

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో కొనసాగుతున్న జనని చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ 25,000 విరాళంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి శనివారం అందజేసిన గోల్డ్ మర్చంట్ దర్శి రాము. ఈ సందర్భంగా దరిశి రాము మాట్లాడుతూ కూతురి వివాహ సందర్భంగా ఆగస్టు 9వ తేదీన అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నం పెట్టాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యరవా శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, అమీర్జాన్, తదితరులు పాల్గొన్నారు.



# ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

### మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ

**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ రఫీ సూచించారు. నెల్లూరు జిల్లా ఉపరవాణా కమిషనరు బి చందర్ ఆదేశముల మేరకు ఓవి రోడ్ లోని వివేకా డిగ్రీ కళాశాల నందు రహదారి భద్రత పై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా కందుకూరు మోటారు వాహనముల తనిఖీ అధికారి ఎస్ కె యండి రఫీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ విలువైన జీవితాన్ని కాపాడుకోవడానికి ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించాలని, అక్కడి విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలను గురించి, రోడ్డు సేఫ్టీ అంశాల గురించి, హెల్మట్ యొక్క ప్రాధాన్యత గురించి సువివరంగా తెలియజేశారు. విద్యార్థులు, యువకులు అధిక స్పీడ్ తో వాహనాలు నడపడం మిక్కిలి ప్రమాదకరమని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఆర్టిఏ నిబంధనలకు లోబడి ప్రతి పౌరుడు వ్యవహరించాలని ఆయన ఈ




సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమములో భాగంగా అసిస్టెంట్ మోటారు వాహనముల తనిఖీ అధికారి యస్ మల్లికార్జున రెడ్డి ట్రాఫిక్ నిబంధనల గురించి విద్యార్థులకు వివరిస్తూ ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మోటార్ సైకిల్ నడుపునపుడు విధిగా హెల్మట్ ధరించవలెనని, ఏదైనా రోడ్ ప్రమాదం సంబవించినప్పుడు ఆ ప్రమాదంలో ఉన్నవారిని మానవతా దృక్పధంతో స్పందించి త్వరితగతిన



వారికి వైద్యసహాయము అందించే విధంగా ఉండినచో మరణముల సంఖ్య తగ్గించ వచ్చునని తెలియచేసారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలి అనే అంశంపై 108 సిబ్బందితో కలిసి ఆయన విద్యార్థులకు డెమోను నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల టాపర్ పేద విద్యార్థులకు చేయూత



**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరు నందు గత సంవత్సరము ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం కాలేజీ టాపర్ గా నిలిచిన బసిరెడ్డిపాలానికి చెందిన కుడుముల అఖిల వారి తల్లిదండ్రుల యొక్క ఔదార్యం అభినందనీయమని ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాల నందు ఎంపీసీ గ్రూపు చదివి కళాశాల టాపర్ గా నిలిచి (966 మార్కులు సాధించిన) కుడుముల అఖిల కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ఫీజులు కట్టలేని వారు ఉన్నచో వారికి తోడ్పాటునందించుటకు అఖిల తల్లిదండ్రులు పదివేల రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు కి అందించారు.

ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి యొక్క గొప్ప దాన గుణానికి విద్యార్థులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు గుర్తించి వారి జూనియర్స్ కి ఉపయోగించమని తెలపటం గొప్ప విషయమని అన్నారు. అమ్మాయి తండ్రి రమేష్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు కార్పోరేట్ కళాశాల మోజులో పడి డబ్బులు వృధా చేసుకుంటున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చదువు క్రమశిక్షణ చాలా బాగా ఉన్నదని అందువలననే మా కూతురికి 966 మార్కులు సాధించి మా గ్రామం నందు చదువుకుంటున్న విద్యార్థులందరిలో మెరుగైన మార్కులు సాధించినదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అఖిలకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అఖిల యొక్క అమ్మ బసిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ గా పనిచేస్తూ ప్రభుత్వ కళాశాలలో వారి కుమార్తెను చదివించటం గర్వకారణం అని ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలుపు కార్యక్రమంలో గణిత అధ్యాపకులు కాశీరత్నం, భౌతిక శాస్త్రం అధ్యాపకురాలు మాధవి, రసాయన శాస్త్రం అధ్యాపకులు రాజశేఖర్, హిందీ అధ్యాపకురాలు పరుచూరి ఉష మిగిలిన అధ్యాపకు సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## ముగిసిన టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం



**కందుకూరు పెన్ పవర్, జూలై 27**

బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని సపోర్టింగ్ ఆంధ్ర స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎల్టీ) ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా రాష్ట్ర విద్య పరిశోధన మండలి, సమగ్రశిక్ష సంయుక్తంగా హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, సీఆర్ఎంటీలకు 9 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంఈఓ కె సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ' టీచ్ టూల్ ' ట్రైనింగ్ ముగింపు సందర్భంగా శిక్షణార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తరగతి గది బోధనాభ్యసనలో పరిశీలన అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. శిక్షణార్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదిలో జరిగే బోధనాభ్యసన గురించి నిరంతరం పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు ఎం నరసింహమూర్తి, శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనీలు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలు





**పెన్ పవర్ పామూరు జూలై 27**

పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నందు శనివారం ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి కార్యక్రమం జరిగినది . ఈ సందర్భంగా కటకం సజన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కటకం సజనా మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశ రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలామ్ 2015 జూలై 27 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యాడు. షిల్లాంగ్ లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలామ్ హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయాడు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలామ్ను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. అతను గుండెపోటుతో చేరినట్లు, పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలామ్ కన్నుమూశాడు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలామ్ వర్ధంతి

**వేటపాలెం, జూలై 27,పెన్ పవర్**

వేటపాలెం జీవీకేసీ ఎ యిమ్ ఫర్ సేవ, బాలుర వసతి గృహంలో, పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ వర్ధంతి ని పురస్కరించుకుని, వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సం ఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, అబ్దుల్ కలాం ఎప్పుడూ, కలలను సాకారం చేసుకోండి అనే నినాదంతో, విద్యార్థులు ఉన్నత స్థితి ఎదగాలని కోరు తుంటారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి స్మారక పరిరక్షణ సమితి ఫౌండర్ చైర్మ న్ గుడివాడ వేణుగోపాల్ మా ట్లాడుతూ, అబ్దుల్ కలామ్ ప్రజ లకు కష్ట పడే తత్వాన్ని అలవ ర్చుకోమని నిరంతరం బోధిస్తూ నే ఉంటారన్నారు. పట్టభద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెం కట లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్.అబ్దుల్ కలామ్ అనేక అణు సంబంధమైన పరిశోధన లు, అనేక ఉపగ్రహాల తయారీ లో కీలక పాత్ర పోషించి, భారత దేశంలో అత్యున్నతమైన స్థానా న్ని సాధించి, ఒక గొప్ప వ్యక్తిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయా రన్నారు. జీడిపప్పు ఉత్పత్తి దా రుల సంఘ అధ్యక్షులు పూటు కూరి నాగశ్రీనివాసరావు మాట్లా డుతూ, శ్రీ స్వామి దయానంద సరస్వతి లా, అబ్దుల్ కలామ్ కూడా విద్యాభివృద్ధికి కృషి చే శారని అన్నారు. తదుపరి పట్ట భద్రుల సంఘం నిరంతరం నిర్వ హించే, సేవా కార్యక్రమాలలో




భాగంగా, వసతి గృహంలోని విద్యార్థులకు చాపలను పంపి ణీ చేశారు.కార్యక్రమంలో అమ ర జీవి పొట్టి శ్రీరాములు స్మృతి స్మారక పరిరక్షణ సమితి ఫౌం డర్ చైర్మన్ గుడివాడ వేణుగో పాల్, వేటపాలెం గ్రామ వస్త్ర వ్యాపారులు జాగా బత్తుని పోతురాజు, షేక్ షమీమ్, పూ టుకూరి నాగ శ్రీనివాసరావు తదితర ప్రముఖులు, పట్టభ ద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్, చుండూరి నాగాంజనేయులు, రావి మస్తా న్ రెడ్డి, ప్రతి శరత్ బాబు, కోటి స్వామి గుప్తా, బాలకృష్ణ దొగు పర్తి, గొడవర్తి రామకృష్ణ, గుణ శేఖర్, నున్నా శివప్రసాద్, కర ణం మురళీకృష్ణ, శ్రీమన్నారా యణ, షేక్ షమీమ్, షేక్ హాకీ మ్, ప్రేరక్ సుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి




**కనిగిరి అర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 27**

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం అతిసారవ్యాధి నియంత్రణ మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది డయేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది పట్టణంలోని డోర్ టు డోర్ వెళ్లి సీజనల్ వ్యాధులపై సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాదు, ఆర్ ఐ ప్రదీప్, ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత..యూనియన్ బాంక్ మేనేజర్ మానస




**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 27**

పర్యావరణంను పరిరక్షించడం కోసం మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యూనియన్ బాంక్ మేనేజర్ కేసాని మానస ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు.ఎట్రావారిపాలెం లోని హై వెండ్ హై స్కూల్ యందు యూనియన్ బ్యాంక్ వారు “తల్లి కోసం ఒక చెట్టు” అనే కార్పొరేట్ సామాజిక భాధ్యత కార్యక్రమంలో భాగంగా 350 మొక్కలను శనివారం నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా




జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నామన వెంకట శివన్నారాయన మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం అందరు సుస్థిరభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులురెడ్డి, హై వెండ్ హైస్కూల్ ఛైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరావు, ఎం డి సాయిమహేంద్రబాబు ,డైరెక్టర్ చాందిని ,చీరాల శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిత కోసం తపించిన మహా తపస్వి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్

### చీరాల ఎమ్మెల్యే మద్దులూరిమాలకొండయ్య




**చీరాల, జూలై 27,పెన్ పవర్**

యువత భవిత కోసం తపించి న మహాతపస్వి, మిస్సైల్ మ్యా న్ ఆఫ్ ఇండియా, మాజీ రాష్ట్ర పతి, భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ అని,చీరాల ఎ మ్మెల్యే మద్దులూరి మాలకొండ య్య అన్నారు. అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా, టిడిపి కా ర్యాలయ ఆవరణలో, మహనీ యుడైన అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ,తుది శ్వాస వరకు భారతమాత సేవ లో తరించి, యువత భవిత కోసం తపించిన మహాతపస్వి, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్ర పథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని, దేశ యువ తకు ఆదర్శ ప్రాయులని, ఆ మ హనీయుని జీవితం స్ఫూర్తి దా యకం అని అన్నారు. కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ఏపీజే అబ్దుల్ కలాం

### అంతరిక్ష శాస్త్రవేత్తగా ,భారత రాష్ట్రపతిగా పదవులకు వన్నెతెచ్చిన ఏపీజే అబ్దుల్ కలాం


### మిస్సైల్ మెన్ గా పేరు ప్రఖ్యాతులు పొంది అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప ఆదర్శవాది

### భరతమాత గర్వించదగ్గ ముద్దుబిడ్డ ఏపీజే కలాం -మళ్ళీ నగరం హైస్కూల్లో ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమం




**కొమరోలు పెన్ పవర్ జూలై 27**

భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన గొప్ప మేధావి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అని కొమరోలు మండలం అల్లినగరంలో గల మునుగునూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి పేర్కొన్నారు .అంతరిక్ష శాస్త్ర పరిశోధకులు, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని శనివారం ఆ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ సందర్భంగా ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు గురు స్వామి, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఆ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు గురు స్వామి మాట్లాడుతూ బాల్యం నుంచే పేదరికంతో అనేక కష్టాలను ఎదుర్కొంటూ అంచలంచలుగా ఎదిగిన అబ్దుల్ కలాం అంతరిక్ష శాస్త్రవేత్తగా పేరుపొందారని ఆయన తెలిపారు. దీనితో భారతదేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు వ్యాపించిందని అన్నారు. ఆయనలో గల నీతి నిజాయితీ, మేధాశక్తి అచంచలమైన దేశ భక్తి ,సేవను గుర్తించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం ఏపీజే అబ్దుల్ కలాం కు రాష్ట్రపతి పదవి ఇచ్చి గౌరవించిందని అన్నారు. దీనితో అబ్దుల్ కలాం రాష్ట్రపతి



పదవికి వన్నె తెచ్చి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచారన్నారు .ఆయన రాష్ట్రపతిగాను అంతరిక్ష శాస్త్ర పరిశోధకులుగా కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ తీరిక చేసుకుని విద్యాసంస్థలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించి వారికి తగు సూచన సలహాలు ఇచ్చేవారని ఆయన పేర్కొన్నారు .కలలు కనండి ..వాటిని సహకారం చేసుకోండి అనే నినాదంతో విద్యార్థులలో ఉత్సాహం, పట్టుదల నింపేవారని, దీనితో ఎందరో విద్యార్థులు ఆయన చూపిన బాటలో నడిచి గొప్పవారయ్యారని తెలిపారు. కావున తమ పాఠశాల విద్యార్థులు కూడా ఏపీజే అబ్దుల్ కలాం ఆదర్శాలను పుణికిపుచ్చుకొని ,ఆయన చూపిన బాటలో నడుస్తూ గొప్ప మేధావులు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ 7.83 లక్షలు

**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 27**

అయ్యవారిపల్లి పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారికి శనివారం భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ 7,83,556 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. 2,315 మంది భక్తులు స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు . లడ్డు ప్రసాదం ద్వారా 1,89,885 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే గత వారం కంటే ఈవారం ఆదాయం తగ్గింది.

## వైస్ ఛాన్సలర్‌ను కలసిన బెల్లంకొండ అధినేతలు



**పొదిలి, పెన్ పవర్ జూలై 27**

ఒంగోలు పట్టణంలోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డివిఆర్ మూర్తిని బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులతోపాటు మద్దుల శ్రీనివాసరావు శనివారం నాడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మూర్తిని శాలువతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి, తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మూర్తి బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలతో మాట్లాడుతూ విద్యాసంస్థల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు.

## పీహెచ్సీ వైద్యుని పై ఫార్మసిస్టు దాడి, ఎస్పీకి ఫిర్యాదు



**వేటపాలెం ,పెన్ పవర్,జులై 27**

వేటపాలెం పీహెచ్సీలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న జిఎన్.ప్రసాదరావు తనపై దాడి చేశాడని ఆ పీహెచ్సీ వైద్యుడు డాక్టర్ బాలరాజు శనివారం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.మందుల కొరత ఉంటే తనకు చెప్పాలని తాను కోరగా ఫార్మసిస్టు దౌర్జన్యానికి పాల్పడ్డారన్నారు.గతంలోనూ అతను తన పట్ల దురుసుగా ప్రవర్తించాడని,అతడి నుండి తనకు ప్రాణహాని ఉందని డాక్టర్ బాలరాజు తన ఫిర్యాదులో పేర్కొన్నారు.డిఎంహెచ్ఓకి ఫిర్యాదు కాపీ అందజేశారు.

## ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయం

**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 27**

భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ నాయకులు వివిఆర్ మనోహర్ రావు, న్యాయవాది చప్పరం వాసు, జనవిజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు గాయజ్ భాష అన్నారు. శనివారం ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక వైయస్సార్ రోడ్ లోని తాతపూడి సెంటర్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నేతృతంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలో ఒక పేద జాలరి కుటుంబంలో జన్మించినటువంటి ఏపీజే అబ్దుల్ కలాం పేదరికం జయించారని, ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో ఎస్దాని భాష, బడే భాయ్, ఐజక్, ఉంగరాల మస్తాన్, మస్తాన్, ఆర్టీసీ గౌస్ బాషా, సీనియర్ జర్నలిస్టు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



## గర్భవతులకు, చిన్నపిల్లలకు

# వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 27**

గర్భవతులు మరియు పిల్లలందరికీ క్రమానుసారం వ్యాధినిరోధక టీకాలు ఇవ్వాలని, అవి ఎప్పటికప్పుడు ఆన్ లైన్ చెయ్యాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డిఐఓ డా.ఉమా మహేశ్వరి సూచించారు. శనివారం బడేవారిపాలెం ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆమె సందర్శించారు. సందర్భంగా



స్థానిక ఏఎన్ఎం , మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఆశాల నుద్దేశించి ఆమె మాట్లాడుతూ ఏ ఒక్క బిడ్డ మిస్ కాకూడదని, ప్రతి బిడ్డకూ వారి వయసును బట్టి ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలని అది మనందరి బాధ్యత అని ఆమె తెలియజేశారు.ప్రమాదకర గర్భిణీలను మొదటి త్రైమాసికంలో గుర్తించి, వారికి తగు చికిత్స, సూచనలు ఇవ్వడం,బర్త్ ప్లానింగ్ గురించి అవగాహన కల్పించి, మాతృ,శిశు మరణాలు జరగకుండా చూడాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉమామహేశ్వరి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ శివరామయ్య, హెఇఓ ప్రసాద రావు, సూపర్ వైజర్లు బాలరాజు, పద్మావతి స్థానిక ఏఎన్ఎం లావణ్య, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అనూష, ఆశా కార్యకర్తలు పార్వతి, పద్మ పాల్గొన్నారు.

## జగన్ మోహ రెడ్డి ధర్నాకు కాంగ్రెస్ పార్టీ

# ఎందుకు మద్దతు ఇవ్వాలి ?

### రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,

### చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ

**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 27**

కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ, ఆర్థిక లబ్ది పొంది, అభివృద్ధి చెంది ప్రతిగా మేలు చేయకపోగా రాజకీయంగా దెబ్బతీసినందుకు జగన్మోహన్ రెడ్డికి, వైకాపా ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలా? అని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ యం. రాధాకృష్ణ ప్రశ్నించారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో చేసిన ధర్నాకు మద్దతు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీని విమర్శించే ముందు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ఇండియా కూటమిలోని పార్టీలు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ధర్నాకు మద్దతు ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా, వారిని నిరోదించకుండా రాజధర్మం పాటించిన విషయం జగన్మోహన్ రెడ్డి గ్రహించాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి విధానపరమైన రాజకీయ శత్రువు అయిన మతోన్మాద భారతీయ జనతా పార్టీతో గత ఐదు సంవత్సరాల నుంచి అంట కాగుతూ, అవకాశం దొరికిన ప్రతి సందర్భంలో కాంగ్రెస్ పార్టీని గాంధీ నెహ్రూ కుటుంబాన్ని తూర్పారబట్టినందుకు మద్దతు ఇవ్వాలా? కాంగ్రెస్ పార్టీకి వెన్నెముకగా నిలిచే ముస్లిం మైనారిటీల మనోభావాలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్.ఆర్.సి సిఏఏ,ఎన్.పి.ఆర్ చట్టాలకు మద్దతునిచ్చి నందుకు కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలియజేయాలా? లౌకిక వాద భావాలకు పుట్టినిల్లు అయిన కాంగ్రెస్ పార్టీ మణిపూర్లో క్రైస్తవుల మీద, ప్రార్థనా మందిరాల మీద జరిగిన దాడి లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోగా, వేలాది మంది నిరాశ్రయులై, కోట్లాది రూపాయల ఆస్తులు కోల్పోయి శిబిరాల్లో తలదాచుకుంటున్న అమానవీయ చర్యలకు వ్యతిరేకంగా పోరాడుతుంటే భాజపా నాయకులకు బాధ కలిగించ కూడదని మౌనం వహించి నందుకు సంఘీభావం తెలియజేయాలా? అని ప్రశ్నించారు. బిజెపితో ఇప్పటికీ కూడా పరోక్ష పొత్తును కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక రాజకీయాలకు మద్దతునిస్తున్నందుకు సహకారం అందించాలా? మీ అనుచరులతో గాంధీ నెహ్రూ కుటుంబాన్ని అవకాశం దొరికినప్పుడల్లా తీవ్ర పదజాలంతో విమర్శించి, మానసికంగా గాయపరుస్తున్నందుకు సంఘీభావం తెలియజేయాలా? దేశానికి వెన్నెముకైన ఆకలిగొన్న వారికి పట్టెడన్నం పెట్టి ఆకలి తీర్చే అన్నపూర్ణమ్మ తల్లి ముద్దు బిడ్డ లైన అన్నదాతలకు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీ వ్యవసాయ రంగ వ్యతిరేక చట్టాలను ప్రవేశపెడితే అన్నదాతలకు వ్యతిరేకంగా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని బలపరిచినందుకు జగన్ రెడ్డి దీక్షకు మద్దతు ఇవ్వాలా? రాహుల్ గాంధీ గారి మీద అనర్హత వేటు వేసి నివాస గృహం ఖాళీ చేయించిన సమయంలో మౌనం వహించడమే కాక మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచినందుకు జగన్మోహన్రెడ్డికి మద్దతు పలకాలా? అని అన్నారు . సోనియా గాంధీ రాహుల్ గాంధీ మీద



అక్రమ కేసులు బనాయించి విచారణ జరుపుతున్న సమయంలో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తినప్పటికీ జగన్ మోహన్ రెడ్డి ఒక్క మాట కూడా మాట్లాడకుండా భాజపా విధానాలను పూర్తిగా సమర్థించినందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలా ?అనేది వివరంగా తెలియచేయాలని డిమాండ్ చేశారు... ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన లతో భారతీయ జనతా పార్టీ కూటమి కట్టి జగన్ రెడ్డిని ఓడించినప్పటికీ లోక్ సభ స్పీకర్ ఎన్నికల విషయంలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ బలపరచాలా? తెలియ చెప్పవలసిన అవసరం ఆవశ్యకత జగన్ రెడ్డి మీదనే ఉంది. జగన్ రెడ్డికి కష్టం వస్తే దేశంలోని అన్ని పార్టీలు, నాయకులు అందరూ స్పందించి మద్దతు ఇవ్వాలి. కానీ ఇతరులకు సమస్య ఎదురైతే మాత్రం తన స్వంత, స్వార్థ ప్రయోజనాలు పరిరక్షణకు పెద్ద పీఠ వేసే జగన్ మోహన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మద్దతు కోరే అరత లేదని అన్నారు.అదే సమయంలో జగన్ రెడ్డి ప్రజా వ్యతిరేక పాలనను తిరస్కరించి మంచి పరిపాలన అందిస్తారని నమ్మకంతో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి ఓట్లు వేస్తే ఈనాడు రాష్ట్రాన్ని అశాంతి, అల్లర్లకు నిలయంగా మార్చడం సమంజసం కాదని సుదీర్ఘ పాలనానుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అల్లర్లకు అరాచకాలకు కారకులైన వారు ఎవరైనప్పటికీ,ఏ పార్టీకి చెందిన వారైనప్పటికీ కఠిన చర్యలు తీసుకుని రాష్ట్రంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## గుడ్లూరు వైద్యశాలను సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఉమామహేశ్వరి





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 27**

స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్.ఉమామహేశ్వరి శనివారం సందర్శించారు. పీ.హెచ్.సీ ని తనిఖీ చేసి, పలు రికార్డులను పరిశీలించారు. శనివారం జాతీయ టీకాల కార్యక్రమం పీ.హెచ్.సీ పరిధిలోని అన్ని గ్రామాల్లో అమలు జరుగుచున్న విధానంను ఆరోగ్య కేంద్రం నందు రివ్యూ చేశారు. అంతేకాకుండా టీడీ (టెటనస్ – డిప్తిరియా) వ్యాక్సిన్ స్పెషల్ డ్రైవ్ అమలు జరుగుచున్న కార్యక్రమంను కూడా ఆమె పరిశీలించారు. అనంతరం గుడ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు టీడీ వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సభిహా సుల్తానా, సీహెచ్ఓ భాస్కరరావు, హాస్పిటల్ సిబ్బంది, ఏ.ఎన్.ఎం లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు గంటల్లో తల్లి వద్దకు బాలికను చేర్చిన ఎస్ఐ నరసింహారావు

### సురక్షితంగా మహితను అప్పగింత

### బెస్తవారిపేట ఎస్సై నరసింహారావు



**బేస్తవారిపేట, పెన్ పవర్ జులై 27:**

బేస్తవారిపేట పట్టణంలో తప్పిపోయి తిరుగుతున్న బాలికను పోలీసులు సురక్షితంగా పోలీస్ స్టేషన్ లో బాలికను ఉంచారు. సామాజిక మాధ్యమాల ద్వారా పోలీసులు బాలిక ఫోటోలు వైరల్ చేయగా గుర్తించిన కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి పోలీసులను ఆశ్రయించారు. అర్ధవీడు మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన నాగమ్మ బేస్తవారిపేట లోని తన పెద్ద కూతురు వద్దకు శనివారం ఉదయం వచ్చింది.ఆ సమయంలో నాగమ్మ చిన్న కూతురు మహిత బస్టాండ్ సెంటర్లో తప్పిపోయింది. బస్టాండ్ సెంటర్లో ఏడుస్తూ ఉన్న పాపను స్థానికులు గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం వెంటనే స్పందించిన ఎస్సై మాధవరావు పాపను స్థానిక పోలీస్ స్టేషన్లో ఉంచారు.పోలీస్ స్టేషన్లో విషయం తెలుసుకున్న బాలిక వివరాలను తెలుసుకున్న ఎస్సై నరసింహారావు బాలికను తల్లికి సురక్షితంగా అప్పగించారు.చిన్నపిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని బాలిక తల్లికి ఎస్సై నరసింహారావు కౌన్సిలింగ్ ఇచ్చి ఇంటికి పంపారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ని ప్రకాశం జిల్లా, దర్శి నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు

**దర్శి, పెన్ పవర్ జులై 27**

మంగళగిరి లోని డిజిపి ఆఫీస్ లో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ డాక్టర్ కడియాల లలిత్ సాగర్ లు భేటీ అయ్యారు. దర్శి నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు గత ఎన్నికల్లో వైసిపి ఏకపక్ష దాడులు దౌర్జన్యాలపై ఉన్న పెండింగ్ కేసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా దర్శిలో సామాన్య ప్రజానీకానికి ప్రశాంతమైన జీవితం ఉండే విధంగా లా అండ్ ఆర్డర్ ఉండాలని అందుకు పోలీస్ సిబ్బంది సహకారం అందించాలని కోరారు అదేవిధంగా నియోజకవర్గంలోని పోలీస్ సిబ్బంది నియామకాలపై కూడా డిజిపి తో సుదీర్ఘంగా చర్చించారు . ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆమె కోరారు. లక్ష్మి కోరిన పలు అంశాలపై డిజిపి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ పరంగా మీకు సంపూర్ణ సహకారం అందిస్తామని డిజిపి హామీ ఇచ్చినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.



## భారత్ పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కందుల విగ్నేష్ రెడ్డి





**పొదిలి, కెన్ పవర్ జూలై 27**

పొదిలి పట్టణ శివారు గ్రామమైన కాటూరి వారి పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ బంక్ ను మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి శనివారం నాడు లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా విగ్నేష్ రెడ్డి మాట్లాడుతూ పెట్రోల్ బంక్ నిర్వాహకులు తమ వ్యాపారాన్ని సజావుగా సాగిస్తూ, వాహనదారుల అభిమానాన్ని చూర గోనాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాటూరి నారాయణ ప్రతాప్, కాటూరి నారాయణరావు, డాక్టర్ స్వర్ణ గీత, కాటూరి శ్రీను, పోపూరి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మొక్కలను అందించిన బ్యాంక్ మేనేజర్





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 27**

జీవకోటికి ఆధారమైన చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని వెల్లటూరు యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం శివ శంకర్ రావు అన్నారు. కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాల మేరకు భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో యూనియన్ బ్యాంక్ మేనేజర్ యం శివశంకరరావు శనివారం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటి 90 మొక్కలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ" పర్యావరణ పరిరక్షణలో జీవకోటి మనుగడలో మొక్కలు చాలా కీలకమైనవని,వాటిని పరిరక్షించవలసిన బాధ్యత మనందరి మీద ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిఎంను కలిసిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు

**కావలి పెన్ పవర్ జులై 27**

కావలి పట్టణంలో ఆర్టీసీ ఉద్యోగులుగా పదవీ విరమణ చేసిన తర్వాత రిటైర్డ్ అయిన ఆర్టీసీ ఉద్యోగులు చనిపోతే వారిని బరియలు చేసేందుకు ఆర్టీసీ యాజమాన్యం కొంత ఆర్థిక సహాయాన్ని అందించడం పరిపాటి. అయితే రిటైర్డ్ అయిన టి.ఐ. టు. జి.లూక్ శనివారం కావలి డిపో మేనేజర్ ని కలవడం జరిగిందని అనంతరం డిఎం మాట్లాడుతూ, ఇక్కడ కాదు కందుకూర్ లో కూడా 6 నెలల నుండి రావాలి వచ్చినప్పుడు ఇవ్వడమే తప్ప మేము చేసేది ఏమీ లేదని సమాధానం తెలిపినారు. పై విషయం పై విషయాన్ని ఉన్నత అధికారులు చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని అందించవలసినదిగా ఉద్యోగులు కోరుతున్నారు.

# వైభవంగా నూతన ఆలయ నిర్మాణ శిలాస్థాపన

## వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు నేతృత్వంలో విశేష పూజలు









**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జూలై 27**

పట్టణంలో శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణానికి శనివారం ఉదయము శిలాస్థాపన కార్యక్రమాన్ని వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఆర్యవైశ్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదపండితులు గణపతి పూజ, పుణ్యాహవాచనము, శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి మాత కు సహస్రనామార్చన ఆలయ కమిటీ వారు నిర్వహించారు. అనంతరం ఆషాడ మాసం సందర్భంగా గోరింటాకు పండుగను నిర్వహించారు. ఉదయం గం. 8.30నీలకు శిలాస్థాపనము చేసి, పూజ నిర్వహించి నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం దిద్దారు. పూజా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా తాళ్లాయపాలెం శైవ క్షేత్ర పీఠాధిపతి శివస్వామి పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ గౌరవాధ్యక్షులు, వాసవి సత్రం సముదాయం అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు దంపతులు, అధ్యక్షులు దేవకిశ్రీనివాసులు దంపతులు , కార్యదర్శి, ట్రెజరర్, బచ్చు రమేష్ దంపతులు, కొలిపర్తి వెంకటస్వామి దంపతులు తదితరులు నిర్వహించారు. వేద పండితులు ఆర్ రమేష్ స్వామి, అజయ్ స్వామి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈకార్యక్రమాన్ని పెద్దశెట్టి వెలుగూరి చంద్ర, టంగుటూరి గోవిందరావు, కోటకొండలు, నార్లపాటి మల్లికార్జున రావు, గుప్తా , వేమ సత్యనారాయణ శ్రీరామాలయం యువజన సంఘం, వాసవి మహిళా సంఘం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణన్ని నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయి "రోప్ స్కిప్పింగ్ పోటీలకు"

# పెద్ద దోర్నాల విద్యార్థులు ఎంపిక







**పెద్ద దోర్నాల పెన్ పవర్ జులై 27**

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు కె. అఖిల్, పి. వసంత్, బి.చరత్ కుమార్, 6.తరగతి, కె. కృష్ణవేణి బాయి, జి.రిషి, వి.అంజలి 7.తరగతి, షేక్. ఆసిఫా 8.వ తరగతి, యం. విజయలక్ష్మి, ఎస్. మిరియం 9.వ.తరగతి లు జిల్లా స్థాయిలో జరిగిన రోప్ జంప్ స్కిప్పింగ్ సైక్లింగ్ , డబుల్ బౌన్స్ అండర్ -12 14 విభాగ పోటీల్లో ప్రతిభను కనపరిచి "రాష్ట్ర స్థాయి" రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. వి. నారాయణ రెడ్డి గారు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామానాయక్ హెచ్.రామా నాయక్ తెలిపారు. ఈ నెలలో ఒంగోలు నందు నిర్వహించిన జిల్లా స్థాయి స్కిప్పింగ్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. రాష్ట్ర స్థాయి పోటీల వేదిక రాష్ట్ర స్థాయి రోప్ జంప్ స్కిప్పింగ్ పోటీలు ఆదివారం నంద్యాల్లోని మహానంది ఆలయం నందు రాష్ట్ర స్థాయి " రోప్ జంప్ స్కిప్పింగ్ ఛాంపియన్ షిప్" పోటీల్లో బాల,బాలికలు పాల్గొంటారనితెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన బాల, బాలికలు వసంత్, చరత్, కృష్ణవేణి బాయి, అఖిల్, రిషి, అంజలి, విజయలక్ష్మి , ఆసిఫా,మిరియం లను మరియు శిక్షణ ఇచ్చి, రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులు పి. రామా నాయక్, హెచ్ .రామా నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి. నారాయణరెడ్డి , స్టాఫ్ సెక్రటరీ నాగమూర్తి , ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ , యోగా మాస్టర్స్ ఎ. మహేష్ రెడ్డి, ప్రేమ్చంద్, ఉపాధ్యాయేతర సిబ్బంది, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# బ్యాంకులో పెన్షనర్ల కు ప్రత్యేక కౌంటర్

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ -మేనేజర్ శ్రీ సూర్య ప్రకాష్ రావు





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గిద్దలూరు శాఖలో పెన్షనర్ల కు నెలలో మొదటివారం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి సముచిత సేవాలందిస్తామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్ రావు పేర్కొన్నారు శనివారం నాడు స్థానిక విశ్రాంత ఉద్యోగ సంఘ కార్యాలయంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈసందర్భంగా సూర్యప్రకాశ రా మాట్లాడుతూ ఎస్బిఐ పెన్షన్ కు సంబంధించి బ్యాంకులో వారికి లభించే సేవలను యోనో యాప్ ను ఉపయోగించుకునే పద్ధతి , జాయింట్అకౌంటు, టీడీఎస్ మొదలగు విషయాలను గురించి వివరించారు . గిద్దలూరు శాఖ బ్యాంకు మేనేజర్ రామారావు మాట్లాడుతూ బ్యాంకులో పెన్షనర్ల కు ప్రత్యేక కౌంటర్ ప్రారంభించి నెలలో మొదటి వారంలో వారికి అవకాశం కల్పించగలమని ,వయోభారంతో సంతకం కూడా చేయలేని వారికి వేలిముద్ర గుర్తుతో లావా దేవిలు అనుమతించగలమన్నారు ఈ సందర్భంగా . స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్ రావు ను ఘనంగా సత్కరించారు సమావేశంలో సంఘ అధ్యక్షులు జి రవీంద్రనాథ రెడ్డి కార్యదర్శి ఆదినారాయణ సూరే కొండయ్య ఎం భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు

**కావలి పెన్ పవర్ జూలై 27**

కావలి పురపాలక సంఘ ఉన్నత పాఠశాల ,పాత ఊరు నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ,కావలి వారిచే 80 మంది ఎన్సీసీ క్యాడేట్స్ కు ఉచిత రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు .ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు పాల్గొని ఎన్సిసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, రక్త దానము పై అవగాహన కల్పించి భవిష్యత్తులో ఎన్సిసి విద్యార్థులు అందరూ రక్త దాతలుగా మారాలని పిలుపునిచ్చారు. ఎన్సిసి అధికారి మస్తాన్ వల్లి మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కావలి వారికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు ఎన్సిసి అధికారి మస్తాన్ వల్లి టెక్నీషియన్స్ పద్మావతి ,శేషమ్మ మరియు ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి వేడుక

-ఏపిఎం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో





**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 27**

భారత దేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి మిసైల్ మ్యాన్ గా కీర్తింప బడిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం మిస్సైల్ మెన్ గా కీర్తించబడ్డారని ఏపిఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అన్నారు.శనివారం భారతరత్న అబ్దుల్ కలాం వర్ధంతి వేడుకలను మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సూపరిండెంట్ జలజ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ రాష్ట్రపతి పదవికి వన్నె తెచ్చిన ఘనుడన్నారు.సమస్త ప్రపంచానికి ఆదర్శవంతుడుగా,నిరాడంబరుడైన క్షిపణి పితామహుడుచిరస్మరణీయులనే ఆయన పేర్కొన్నారు. పలువురు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీసీలు కొలకలూరి రజిని కుమారి, కొండేపాటి సాంబయ్య, అకౌంటెంట్ బత్తుల శిరీష,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది డ్వాక్రా మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.

## సంఘ పెద్దలకు స్మశాన వాటిక స్థలాన్ని అప్పగించిన అధికారులు



**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 27**

మండల కేంద్రమైన భ ట్టిప్రోలు దళిత వాడకు దశాబ్ద కాలంకు పైగా స్మశాన వాటిక లేక ఎస్సీ కమ్యూనిటీకి చెందిన ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. గత ప్రభుత్వంలో మంజూరైన స్మశాన వాటికకు సంబంధించిన స్థలాన్ని శనివారం మండల రెవెన్యూ అధికారులు సంఘ పెద్దలకు అందించారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలో గత 15 సంవత్సరాలు నుండి భట్టిప్రోలు లో ఒక వ్యక్తి చనిపోతే అతన్ని సమాధి చేయుటకు చాలా ఇబ్బందికి గురి అవుతున్నారన్నా రు.ఈ క్రమంలో ఇదే విషయంపై సంఘ పెద్దలతో కలసి తహసిల్దారు,ఆర్డీవో, మరియు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లి వినతిపత్రాలు అందించడం జరిగిందన్నారు.మా మా కాలనీ వాసుల గోడు,మా బాధలను తెలుసుకున్న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో ఒక ఎస్సీ గ్రామానికి ఒక స్మశాన వాటిక తప్పనిసరిగా ఉండాలని ఆలోచనతో భట్టిప్రోలు గ్రామంలో డొంక పోరంబోకు గా ఉన్న స్థలాన్ని య1. 75 సెంట్లు భూమిని కేటాయించటం జరిగినదన్నారు.ఈ మేరకు శనివారం స్థానిక వీఆర్వో పి శివరామకృష్ణ, సర్వేయర్ బి శ్రీనివాసరావు లు వచ్చి కేటాయించిన ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన సంఘ పెద్దలు సహకారంతో సంఘానికి అప్పజెప్పడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కనపర్తి కోటేష్, కనపర్తి నాగేశ్వరరావు కనపర్తి రవి,జాలాది సామ్రాట్ మరియు గ్రామ ప్రజల సమావేశంలో ఈరోజు అప్పగించడం జరిగినది.కావున ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కనపర్తి సుందరరావు,గాడిల్లి దేవదాస్,జడ రవీంద్రబాబు,దాసరి చిన్నయ్య,మంద్రు శీను అంబటి మరియా, కిరణ్ మరి కొందరు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అందరూ ఈ సందర్భంగా జగన్ మోహనరెడ్డికి,వరికూ టి అశోకబాబుకు కృతజ్ఞతలుతెలియజేశారు.

### తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మి మరియు డా.లలిత్ సాగర్ సమక్షంలో

# దర్శి, ముండ్లమూరు మండలం నుండి భారీ చేరికలు





**దర్శి పెన్ పవర్ జులై 27**


ప్రకాశం జిల్లాలో ఇప్పటివరకూ వైఎస్ఆర్ సీపీకి కంచుకోటగా ఉన్న దర్శి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆ నియోజకవర్గం సర్పంచులు, ఎంపీటీసి, కార్యకర్తలు ఆ పార్టీని వీడటంతో అక్కడ వైఎస్ఆర్ సీపీ కోట బీటలు వారింది. దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా రావడంతో అక్కడ ఒక్కసారిగా అనూహ్య మార్పులు చేసుకున్నాయి. గొట్టిపాటి లక్ష్మి నాయకత్వ తీరును మెచ్చుకుని ఇతర పార్టీల నాయకత్వశ్రేణులు ఆమెతో కలిసి అడుగేయడానికి సిద్ధపడుతున్నారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆమె సంకల్ప కృషికి తాముసైతం భాగస్వాములం అవుతామని ముందుకొస్తున్నారు. అందులో భాగంగా శనివారం ముండ్లమూరు మండలానికి చెందిన పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసి, కార్యకర్తలు వైఎస్ఆర్ సీపీని వీడి డా,,లక్ష్మి సమక్షంలో టీడీపీలోకి చేరారు. దర్శి ఎల్ పి రోడ్డులోని గొట్టిపాటి లక్ష్మి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె వారందరికీ టీడీపీ కండువాలతో సత్కరించి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. డా,,లక్ష్మి మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ గత వైఎస్ఆర్ సీపీ పాలనలో గ్రామ,మండల ప్రజాప్రతి నిధులు ప్రజల మద్దతుతో గెలిచినప్పటికీ కేవలం ఉత్సవ విగ్రహాల్లానే మిగిలిపోయారని చెప్పారు. అప్పటి ప్రభుత్వం అభివృద్ధి పట్ల పూర్తి నిర్లక్ష్యంతో స్థానిక సంస్థల నిధులను దారిమళ్ళించిందన్నారు. దీంతో ప్రజాప్రతినిధులుగా గెలిచినా తమ హయాంలో అభివృద్ధి చేయలేకపోయామనే బాధ ప్రతీ సర్పంచి, ఎంపిటీసి, జెడ్పీటీసీలకూ ఉందని గుర్తుచేశారు. కనీసం గ్రామంలో సర్పంచి ఉంటారనే అవగాహన కూడా లేనివిధంగా గత పాలకులు పంచాయతీ రాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య సంబంధాలను తెగిపోయిన విధంగా అప్పటి ప్రభుత్వ అరాచక పాలనను ఎవరూ జీర్ణించుకోలేరన్నారు. కాబట్టే, ఈరోజు నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని గొట్టిపాటి లక్ష్మి అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవశాలి శ్రీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా, సమర్థవంతమైన దమ్మున్న నేత డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో సర్పంచులు, ఎంపీటీసి, జెడ్పీటీసీలకు సరైన గౌరవం దక్కుతోందన్నారు. గ్రామాలలో రోడ్లు, మంచినీటితో పాటు ఇతర సదుపాయాల కల్పన... వివిధ ప్రభుత్వ పథకాలన్నీ స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగానే జరిపించేది ఎన్డీఏ ప్రభుత్వం అన్నారు.

ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయడం సిగ్గుచేటు

గ్రామస్థాయి నుంచి మండలం, జిల్లా స్థాయి నాయకుల వరకు ఎమ్మెల్యేలు, ఎంపీలు రాష్ట్ర అభివృద్ధిపై చర్చించేందుకు మమేకం కావడం ఇప్పుడే చూస్తున్నామని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. గత ప్రభుత్వ ఐదేళ్ళ హయాంలో ఇలాంటి స్నేహపూర్వక సంస్కృతిని చూడలేదన్నారు. మట్టి, ఇసుక, మైనింగ్ మాఫియాలను నడిపించి ఆనాటి పాలకులు ఇష్టారీతిగా వ్యవహరించి ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులకు దిగారన్నారు. సొంత సామాజికవర్గానికి చెందిన బంధువులనే నియోజకవర్గాలకు ఇంచార్జులుగా పెట్టి స్థానిక నేతల్ని బొమ్మలుగా చేసి హత్యారాజకీయాలు చేశారన్నారు. అప్పట్లో వైసీపీ పెద్దల బ్యాచ్ చేసిన అకృత్యాలకు పక్క రాష్ట్రాల్లో తలెత్తుకుని తిరగలేని పరిస్థితి ని అందరం చూశామని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రానికి రావాల్సిన బ్రాండ్ ఇమేజ్ మీద దెబ్బకొట్టి.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలైనా తిరగకుండానే రాష్ట్ర పతి పాలన కోరుతూ జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి ధర్నా చేయడం అత్యంత సిగ్గుచేటు అని గొట్టిపాటి లక్ష్మి చెప్పారు. కనీస ప్రతిపక్ష హోదా కోల్పోయి కూడా ఇంకా నీచరాజకీయాలు మానుకోనటువంటి వైసీపీని ఛీకొడుతున్న క్రమంలో ఆ పార్టీ కేడర్ మొత్తం ఖాళీ చేస్తున్నారు. ఇంకా ఆ పార్టీలో ఉన్నవారు కూడా ఆలోచించి మెరుగైన పాలన అందించే ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం మంచిదని గొట్టిపాటి లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ మండల టీడీపీ మండల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, అనుబంధ సంఘాలు, మహిళలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్లలచెరువు వీఆర్ఏ కోటయ్య మృతి





**సంతమాగులూరు, జులై 27, పెన్ పవర్**

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన వీఆర్ఏ అంగ లకుదిటి కోటేశ్వరరావు (కోటయ్య) 56 అనారోగ్య కారణంగా శుక్రవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి చింతా రామారావు, మండల డిప్యూటీ తహసిల్దారు రాఘవరావు, వీఆర్ఓ శ్యామ్, కరీం,పంచాయతీ కార్యదర్శి పూర్ణచంద్రరావు, వీఆర్ఏలు కాల్వ దేవదానం, షేక్ ఆదం షఫీ, ఇశ్రాయేలు, రాఘవరావు మండలంలోని అన్ని గ్రామాల వీఆర్ఏలు తదితరులు పాల్గొని కోటయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఆంధ్రకేసరి వైస్ ఛాన్సలర్ ను కలిసిన బట్టు విద్యా సంస్థల చైర్మెన్ బట్టు రమణా రెడ్డి





**పెద్ద దోర్నాల పెన్ పవర్ జులై 27**

ఆంధ్రకేసరి యూనివర్సిటీ నూతన వైచ్ఛాఛాన్సలర్గా ప్రోఫీసర్ డీ.వీ.ఆర్ మూర్తి గారిని బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయనను దోర్నాల బట్టు విద్యా సంస్థల అదినేత బట్టు రమణా రెడ్డి మరియు వారి కుమారుడు బట్టు రిత్విక్ రెడ్డి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలులోని ఆంధ్రకేసరి యూనివర్సిటీలోని ఆయన ఛాంబర్లో కలిసి బి.ఇ.డి కళాశాల గురించి చర్చించడం జరిగినది .ఈ సందర్భంగా ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైసాఛాన్సలర్ గా ఎన్నికవ్వడం సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఆయనను శాలువా పూలమాలతో సన్మానించారు.

## సబ్ జైలు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన లోకదాలత్ సభ్యులు



**కావలి పెన్ పవర్ జూలై 27**

కావలి పట్టణంలో స్థానిక సబ్ జైల్లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు మండల లోకదాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జి. విక్రమసినా హాజరయ్యారు. అనంతరం అక్కడ ఉన్న రిమాండ్ ఖైదీలకు కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని ఆయనతెలిపారు. తప్పు చేసి జైలుకు వచ్చినప్పుడు ఆ వ్యక్తి పరివర్తన చెంది బయటికి వెళ్లి మరల తప్పులను చేయకుండా మంచి ప్రవర్తన కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిట్ మెంబర్ ఐ. సాయిప్రసాద్ న్యాయవాది జై. శ్రీదేవి , మెంబర్ మాలకొండ రెడ్డి, సూపర్డెంట్ చిన్న సుబ్బయ్య జైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి



**కావలి పెన్ పవర్ జులై 27**

కావలి పట్టణంలో విద్యుత్ వినియోగదారులు కు (28- 7- 2024) ఆదివారం సందర్భంగా కూడా సెలవు ఉన్నప్పటికీ, వెంగళరావునగర్లో రెగ్యులర్ రెవెన్యూ కలెక్షన్ ఆఫీసులో (కరెంట్ ఆఫీస్) లో ఉదయం 9 గంటల నుండి ఐదు గంటల వరకు విద్యుత్ బిల్లులు కట్టించుకోబడును కావున కావలి పట్టణ విద్యుత్ వినియోగదారులు అందరూ గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వసంతరావు తెలిపారు.

## దొనకొండ పాఠశాలలో మొక్కల నాటే కార్యక్రమం

**దొనకొండ, పెన్ పవర్ జూలై 27**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దొనకొండ నందు శిక్ష సాప్తాలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఏ ఎమ్ ఓ రమేష్ సమగ్ర శిక్ష ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది అలాగే మండల ఎంఈఓ గారు ఎన్ సాంబశివరావు గారు మరియు ఎస్ కే అమీర్ టు తరులుపాడు ప్రధానోపాధ్యాయులు సుధాకర్ సార్ గారు రమేష్ మాట్లాడుతూ మొక్కల యొక్క ప్రాముఖ్యతను వివరించారు విద్యార్థులుగా వారు చేయవలసిన కార్యక్రమాన్ని మొక్కలు నాటడానికి ప్రాముఖ్యతను వివరించారు అనంతరం మొక్కలు నాటడం జరిగింది ఎన్సిసి కేర్ నరసింహారావు ఆధ్వర్యంలో ఎన్సీసీ విద్యార్థులు ముఖ్యఅతిథికి ప్రత్యేకంగా గౌరవ వందనం సమర్పించారు అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థినులు విద్యార్థులు మొక్కలు నాటడం జరిగింది.



## హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులుగా గుర్రం ప్రసాద్

*- నేషనల్ వైస్ చైర్మన్ గా చంద్రశేఖర్*

**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 27**



హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ వారి ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ గా మండలంలోని పల్లెకోన గ్రామానికి చెందిన గుర్రం ప్రసాదు శనివారం నూతనంగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా మండలంలోని పెదలంక గ్రామానికి చెందిన ఎన్ చంద్రశేఖర్ బాబు సమస్త నేషనల్ వైస్ చైర్మన్ అనగా బాధ్యతలు చేపట్టారు. రెండు రాష్ట్రాల ఉమ్మడి హ్యూమన్ రైట్స్ చైర్ పర్సన్ డాక్టర్ ఉన్నం జ్ఞానసుందరి వీరిరువురికి ఐడి కార్డులు ఇచ్చి సత్కరించి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా ప్రసాద్, చంద్రశేఖర్ బాబులు మాట్లాడుతూ సమాజంలో ఎటువంటి సమస్యలు ఉన్న,వారి వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన,తమను గాని, సంస్థ సభ్యులలో ఎవరినైనా సంప్రదించి సమస్యలు పరిష్కరించే దిశగా హ్యూమన్ రైట్స్ సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి రాజు,మనోహర్ తదితరులు పాల్గొన్నారు. వీరిరువురి నియామకం పట్ల పల్లికోన గ్రామానికి చెందిన మద్దాచిన్న నాంచారయ్య, నరసింహ, సుబ్బారావు తదితరులు అభినందనలు వ్యక్తపరిచారు.

## ప్రజా ఆదరణ పొందిన వ్యక్తి ఏ.పీ.జే అబ్దుల్ కలాం -శాసనసభ్యులు కావ్య



**కావలి పెన్ పవర్ జులై 27**

ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణములోని స్థానిక జెండా చెట్టు వద్ద ఆయన విగ్రహానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యేకావ్య మాట్లాడుతూ, ఏపీజే అబ్దుల్ కలాం భారతదేశానికే ఒక మిస్సైల్ అనికలాం చెన్నై సమీపంలోని రామేశ్వరంలో జన్మించి తక్కువ ఆర్థికస్థితి ఉన్న కుటుంబం నుంచి వచ్చిన వారిని ఆయన ప్రాథమిక విద్యను స్థానిక పాఠశాలలోనూ, మరియు ఉన్నత విద్యను ఎంఐటిలో పూర్తి చేశారని ఆయన తెలిపారు. భారతదేశం యొక్క మిస్సైల్ ప్రోగ్రాం లో కీలక పాత్ర పోషించారని, పృథ్వి మరియు అగ్ని మిస్సైల్ అభివృద్ధిలో కీలకమైన వ్యక్తి అని తెలిపారు. కలాం విజన్ 20-20 ఇండియా 20 -20 మరియు అన్మాగ్డే లెజెండ్స్ వంటి పుస్తకాలను రచించారని తెలిపారు. తన జీవితాన్ని యువతకు స్ఫూర్తిగా మలిచారు ఆయన జీవితం సాదాసీదా జీవితానికి కఠిన కృషికి మరియు సరికొత్త ఆవిష్కరణలకు అంకితమైనది. ఆయన జీవిత మార్గం మరియు అభిప్రాయాలు యువతకు ప్రేరణలుగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి ఎం వెంకటరమణ తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు హరీష్య బేగం, పబ్బ సాయి విట్టల్ ,టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు రహీం ,40 ఇంచార్జి రఫీ అబ్దుల్ అన్సర్ ,కలాం విగ్రహ కమిటీ సభ్యులు కూటమినేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన నలగాటి

వెంకటాద్రిపాలెం అభివృద్ధికి నిధులు కేటాయించాలని విన్నపం



**స్టాఫ్ రిపోర్టర్ యర్రగొండపాలెం పెన్ పవర్ జులై 27**

చారిత్రాత్మకంగా విశిష్ట గుర్తింపు పొందిన వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయితి అభివృద్ధికి తగిన ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని రాష్ట్ర బిసి విభాగం నాయకులు నలగాటి మల్లికార్జుననాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కోరారు.అమరావతి లో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన గత ప్రభుత్వ హాయాంలో వెంకటాద్రిపాలెం పంచాయితిలోని అనేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని, తెలుగుదేశం పంచాయితిగా పేరుండటంతో నిధులుకేటాయించక నిర్లక్ష్యం చేసారని తెలిపారు.గత తెలుగుదేశం హాయాంలో మీరు చేపట్టిన అభివృద్ధే తప్ప ,నేటివరకు వెంకటాద్రిపాలెం పంచాయితిలో అభివృద్ధి జాడ ఎక్కడ లేదని తెలిపారు.మల్లికార్జుననాయుడు వినతిపత్రం తీసుకుని సమస్యల పరిష్కరించి ,అభివృద్ధికి సహకరిస్తానని హామిఇచ్చారు.

## వీల్ చైర్ అందచేసిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి





**గిద్దలూరు పెన్ పవర్ జులై 27**

గిద్దలూరు పట్టణంలోని, నల్లబండబజారు, 17వ వార్డులో పూర్తి అంగ వైకల్యంతో బాధపడుతున్న టీడీపీ కార్యకర్త షేక్ బాషా సతీమణి రమీజాబీ ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ శనివారంనాడు పరామర్శించి ఆమెకు వీల్ చైర్ ను అందచేశారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే పూర్తి అంగవైకల్యం ఉన్న వారికీ రూ. 15 వేలు అందచేస్తున్నామని, భవిష్యత్తులో తమ కుటుంబానికి ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.

**టీడీపీ నాయకుడి తండ్రిని పరామర్శించిన కృష్ణ కిషోర్...:** గిద్దలూరు పట్టణంలోని నల్లబండబజారులో పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా (పెద్ద బాషా) తండ్రి ఖాదర్ వలి ఆనారోగ్యంతో బాధపడుతూ విశ్రాంతి తీసుకొనుచుండగా వారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు షేక్ షెక్షావలి, చింతలపూరి బాలరాజు, గుర్రం దానియేలు, అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, మరియు కమతం శ్రీనివాసులు, ఉలాపు బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ద్దారపనేని కుటుంబ సభ్యులు

**పెన్ పవర్ పామూరు జూలై 27**



నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని పెంద్యాల సూర్యనారాయణ కుటుంబ సభ్యులు వైభవంగా దేవస్థానాన్ని నిర్వహిస్తున్నారు. శనివారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ధర్మపత్ని పద్మ, కుమారులు తేజ కృష్ణ, చైతన్య కృష్ణ స్వామి వారిని దర్శించుకున్నారు. మారుమూల గ్రామం రామాపురంలో సొంత నిధులతో ఇంతటి ప్రతిష్టాత్మకమైన దేవస్థానాన్ని పెంద్యాల సూర్యనారాయణ నిర్మించడం అభినందనీయమని దారపనేని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. దర్శనానంతరం పెంద్యాల సూర్యనారాయణ, మరియు ఆలయ కమిటీ సభ్యులు దారపనేని కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## అబ్దుల్ కలాం ఆశయానికి కృషి చేద్దాం

**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జులై 27 :**

అబ్దుల్ కలాం ఆశయానికి కృషి చేద్దామని కర్లపాలెం డిప్యూటీ తాసిల్దార్ షేక్ సలీమా అన్నారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద గల విగ్రహానికి ఆమె పూలమాలవేసి సిబ్బందితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి సాటిన మహా మేధావి డాక్టర్ అబ్దుల్ కలాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శ్రీనివాసరావు, వీఆర్వో లు, ఉపాధ్యాయులు ఈ. పోలీసు రావు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

## "మూలపేట"లో శానిటేషన్

# పనులు వేగవంతం

గ్రామాల్లో పనులను పరిశీలించిన ఎంపీడీఓ సీతయ్య.



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 25**

అధిక వర్షాలు, వాతావరణంలో మార్పులనేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ, మూలపేట లో శనివారం చేపట్టే శానిటేషన్ పనులు వేగవంతం చేశారు.ఎంపీడీఓ సీతయ్య ఇక్కడ జరిపే పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించి కలెక్టర్ ఆదేశాలు పై ఏట్టి పరిస్థితి లో సీజనల్ రోగాల పట్ల సచివాలయ, మరియు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండీ గ్రామంలో శత శాతం శానిటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం డౌనూరు, చిట్టింపాడు గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను ఎంపీడీఓ తనిఖీ చేశారు. విధుల నిర్వహణ లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఆయా పంచాయతీల్లో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి లో శానిటేషన్ జరిపించాలని వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ శానిటేషన్ కార్యక్రమం లో సెక్రటరీలు రవీంద్ర, రేష్మ, సింహాచలం, పీల్డ్ అసిస్టెంట్స్ సింహాచలం, ఏఎన్ఎం, ఇంజీనిరింగ్ అసిస్టెంట్స్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలి

మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాలు బాబు...



**నాతవరం పెన్ పవర్ (జులై 27)**

పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పాటు అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాల బాబు కోరారు.శనివారం మండలంలో గునుపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వరహాలు బాబు మాట్లాడుతూ పుట్టినరోజు ఇతర సందర్భాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని అన్నారు.తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి,సిఆర్పి పోలుపర్తి నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# "నల్లగొండ"లో పారిశుద్ధ్య పనులు...!

జిల్లా కలెక్టర్, డిపిఓ, డిఎల్ పి ఓ ఆదేశాలతో పనులు ముమ్మరం



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 27:**

మండలంలోని నల్లగొండ పంచాయతీ నల్లగొండలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. అధిక వర్షాలు వాతావరణం మార్పుల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నల్లగొండ పంచాయితీ పరిధి లోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. జిల్లా కలెక్టర్, డిపిఓ, డి ఎల్ పి ఓ ఆదేశాలతో ఈ నెల 25 నుండి ఆగస్టు 10 వరకు జరిగే శానిటేషన్ పనులు వేగవంతం చేశారు. స్థానిక సర్పంచ్ జంపా రాజకుమారి, పంచాయతీ కార్యదర్శి సత్య గౌరీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులపై సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులను పరిశీలించాలన్నారు. పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం వహిస్తే నివేదికను జిల్లా కలెక్టర్ డి ఎల్ పి ఓ ఎంపీడీవోలకు నివేదిక పంపిస్తానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోమరాజు, ఏఎన్ఎం పుష్పవల్లి, సచివాలయ ఏఎన్ఎం తలుపులమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట పట్టణ వాసులకు తాగు నీటి సమస్య లేకుండా

# చేయడమే నా ప్రథమ లక్ష్యం

### ఎన్టీఆర్ సుజల ద్వారా మినరల్ వాటర్‌ను అతి తక్కువ ధరకు త్వరలో పేట ప్రజలకు అందుబాటులోకి తేనున్నాము -ప్రత్తిపాటి పుల్లారావు









**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 27**

గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 2.3 నెలలుగా పట్టణ వాసులకు ఏర్పడిన తాగు నీటి సమస్యకు చరమగీతం పాడనున్నానని, పట్టణ వాసులకు తాగు నీటి సమస్య లేకుండా చేయడమే నా ప్రథమ లక్ష్యం అని మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేసారు. శనివారం ఉదయం11 గంటల నుండి సుమారు రెండు గంటలు పాత మంచి నీటి చెరువు వద్ద మోటార్ల ద్వారా నీటిని నింపుతున్న పనులను ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షించారు. అనంతరం కొత్త మంచి నీటి చెరువు ను నింపుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది.ఈ సంధర్భంగా వారు మట్లాడుతూ, పేట తాగు నీటి సమస్యను ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. 5 టిఎంసి ల నీరు పట్టణ వాసుల తాగు నీటి అవసరాలకు సరిపోవని, మరో 3 టిఎంసి ల నీరు అదనంగా కావాలని అడిగి,వారిని ఒప్పించడం జరిగిందని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.గత బుధవారం నుండి మొదలైన నీటి విడుదల వచ్చే నెల 6 వ తారీఖు వరకు ఉంటుందని తెలియజేసారు. ఇక నుండి పట్టణం లోని మెరక ప్రాంతాలలో కూడా నీటి సమస్య లేకుండా నీటి పరిమాణాన్ని పెంచి సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.అంతేకాకుండా ఎన్టీఆర్ సుజల ద్వారా 2/- రూపాయలకే మినరల్ వాటర్ ను ఆగష్టు 15 వ తేదీ నుంచి 25 అవుట్ లెట్ల ద్వారా ప్రజలకు అందించే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలియజేసారు.శుభ్రమైన నీటితో సమానంగా నాణ్యత కలిగిన మినరల్ వాటర్ ను కేవలం 2 రూపాయలకే ప్రజలకు అందించి తద్వారా ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమము చేపట్టనున్నట్లు వారు ఈ సంధర్భంగా తెలియజేసారు.

**టిడ్కో నివాస గృహాల విషయంలో ప్రత్యేక పర్యవేక్షణ**

టిడ్కో నివాస గృహాల విషయంలో కూడా ప్రత్యేక పర్యవేక్షణ తీసుకుంటున్నామని, అందులో భాగంగానే పట్టణ సీఐ ని పల్లె నిద్ర చేయమని ఆదేశించామని తెలిపారు. త్వరలో నేను కూడా స్వయంగా టిడ్కో గృహాల వద్ద పల్లె నిద్ర కార్యక్రమము చేస్తానని తెలియజేసారు. టిడ్కో గృహాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఇక ఉపేక్షించమని, అటువంటి చర్యలకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతానని తెలిపారు.నాడు జిల్లాలో ఎవరికీ సాధ్యం కాని విదంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ 52 ఎకరాల సముదాయంలో కట్టిన 4500 ఇళ్లను అర్హులకే అందించి, ఒక ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు ఇక్కడ నివాసం ఉండేలా చర్యలు తీసుకోనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదా లోని తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడటం యువత అదృష్టం...ప్రత్తిపాటి




**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 27**

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని గ్రాండ్ వెంకటేష్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన పల్నాడు స్టూడెంట్ యూత్ కల్చరల్ ఫెస్ట్ - 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు .ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత జీవితంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఎంతో ముఖ్యమని, కనుకనే మన పూర్వీకులు అన్ని రంగాలను ప్రోత్సహించేవారు, అంతరించిపోతున్న కళలను యువత ప్రోత్సహించడం ఎంతో అభినందనీయం అని పేర్కొన్నారు, అన్ని రంగాలు ముందు ఉంటేనే సమాజం ముందుకు పోతుంది అని తెలిపారు, చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడం యువత అదృష్టం అని, చంద్రబాబు ఎప్పుడు యువత భవిష్యత్తు గురించే ఆలోచిస్తారని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గుంటూరు, కృష్ణ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు , సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్, యూటీఎఫ్ పల్నాడు జిల్లా




కార్యదర్శి తిరుమల స్వామి,డివైఎఫ్ఐ, జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోటా సాయి కుమార్ పాల్గొన్నారు.

## ఆయన్న పాత్రుడిని, ప్రత్తిపాటి నీ సత్కరించిన ఆలపాటి రాజా





**చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి జూలై 27**

గుంటూరు పట్టణం లోని మాజీమంత్రి ఆలపాటి రాజా నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన పాత్రుడు . మాజీ మంత్రి చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఆలపాటి రాజా ఇరువురిని శాలువతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు వెన్నా సాంబశివరెడ్డి. షేక్ కరిముల్లా వర ప్రసాద్ .చిట్టిబాబు తదితరులు.